నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 30 నవంబర్ 2023 : పేజీలు 10

## పారిశ్రామికంగా బద్వేలు నియోజక అభివృద్ధికి బాటలు

**-కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-గోపవరంలో నూతన ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు వర్చువల్ విధానం ద్వారా శంఖుస్థాపన చేసిన ముఖ్యమంత్రి**



**కడప, మేజర్‌న్యూస్:** బద్వేలు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేసి ఆ ప్రాంతంలో పేదరికాన్ని నిర్మూలించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తుందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వైఎస్ఆర్ జిల్లాలోని గోపవరం మండలంలో మైక్రో స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద 68.49 ఎకరాల్లో నూతనంగా ఏర్పాటు చేయ తలపెట్టిన ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు బద్వేలు ఎమ్మెల్యే డా. దాసరి సుధ, కుడా చైర్మన్ గురు మోహన్, ఏపీఐఐసి డైరెక్టర్ గోపవరం ప్రభాకర్ రెడ్డి, ఏపీఐఐసి కడప జెడ్ఎం కె. శ్రీనివాస మూర్తి హాజరయ్యారు. వర్చువల్ ద్వారా ముఖ్యమంత్రి కార్యక్రమం ముగిసిన అనంతరం బోర్డు మీటింగ్ హాలులో మిగతా 2లో

## ప్రజలకు నాణ్యమైన ఇంధన సదుపాయం

**-కలెక్టర్ విజయ్ రామరాజు**



**కడప బ్యూరో మేజర్‌న్యూస్:** రెవెన్యూ సంక్షేమంతో పాటు ప్రజలకు నాణ్యమైన సదుపాయం కల్పించేందుకు రెవెన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. బుధవారం స్థానిక పోస్ట్ ఆఫీస్, కార్యాలయ సమీపంలో రెవెన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్)ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ రెవెన్యూ వెల్ఫేర్ సంబంధించి ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో రెవెన్యూ అధికారులతో చర్చించి రెవిన్యూ సంక్షేమానికి ఒక ఆక్టివిటీ ని చేయదలచి పోలీస్ మరియు ప్రిజన్స్ శాఖల లాగా రెవిన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పెట్రోల్ బంక్ ద్వారా రెవెన్యూ సంక్షేమంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఇంధనమును అందించేందుకు దోహదపడుతుందని, ప్రజలు సదుపాయాన్ని వినియోగించుకోవాలని అన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కటింగ్ చేసి రెవెన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్స్ (పెట్రోల్ బంక్)ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, కడప ఆర్డిఓ జి ఆర్. మధుసూదన్, బిపిసిఎల్ స్టేట్ హెడ్ అచ్మాన్ త్రేహన్, బిపిసిఎల్ ట్రేజరీ మేనేజర్ మనోజ్ కన్నారిల్, తహసిల్దార్ శివరామిరెడ్డి ఇతర రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికరంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**-వైయస్సార్ జగనన్న బడుగు వికాసం కింద పెట్టుబడి రాయితీ, విద్యుత్ రాయితీల ప్రోత్సాహం**

**- కలెక్టర్ గిరీష పిఎస్**

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** పారిశ్రామిక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లి గ్రామంలో రూ. 15.92 కోట్ల అంచనాతో 89.72 ఎకరాలలో అభివృద్ధి చేయనున్న నూతన పారిశ్రామిక వాడకు బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాలులో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, డిఆర్ఓ సత్యనారాయణ, జిల్లా పరిశ్రమలశాఖ ఇన్చార్జి జనరల్ మేనేజర్ ఏ.జయలక్ష్మి, ఏపిఐఐసి మేనేజర్ ఎం.ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వర్చువల్ సమావేశం అనంతరం వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న నూతన పారిశ్రామిక వాడ శిలాఫలకాన్ని డిఆర్ఓ, జిల్లా పరిశ్రమల శాఖ ఇన్చార్జి జనరల్ మేనేజర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పోరేషన్ ద్వారా సూక్ష్మ మరియు చిన్న సంస్థల క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం క్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న నూతన మిగతా 2లో



## బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పురపాలక పరిధిలో బుధవారం సాయంత్రం బాబుషూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 23 వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 20వవార్డు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి వార్డు నందు తెలుగుదేశంపార్టీ మానిపెస్టోను ప్రచారం చేస్తు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల యొక్క ముందస్తు మానిపెస్టోను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబు ని ముఖ్యమంత్రిని చేయాలని కోరుతున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నంద్యాల కొండారెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడి, తెదేపాకడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, ఆసం సురేష్ రెడ్డి , నారే ప్రతాప్ రెడ్డి , ఆసం సంజీవ రెడ్డి, రామకృష్ణారాడ్డి,కే శవరెడ్డి, జూటూరు మధుసూదన్, సత్తారు సుబ్బరాజ,గురప్ప సొద్దలదిన్నె దస్తగిరి మహిళా నాయకులు వెంకటలక్షుమ్మ, హరిత, కార్యక్రమంలో శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ మాజీ కౌన్సిలర్లు టప్పా మహబూబ్ బాషా తలారిపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## తప్పులులేని ఓటర్ జాబితా రూపొందించాలి

**-కలెక్టర్ గిరీష పిఎస్**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లాలో వందశాతం తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ ఓటర్ జాబితా సవరణపై ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫామ్స్ పెండింగ్ అనుకున్నంత స్పీడ్‌గా జరగలేదన్నారు. 7డేస్ పెండెన్సీ ఫామ్స్ 8వ రోజుకు పోకుండా క్లియర్ చేయాలన్నారు. 7 డేస్ కి సంబంధించి జిల్లాలో 3092 ఫామ్స్ పెండింగ్లో ఉన్నాయని వీటన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలన్నారు. 30, 45 రోజులకు పైగా ఉన్న దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చివాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి దరఖాస్తు జాగ్రత్తగా పరిష్కరించాలని, ఫామ్స్ తో పాటు విచారణ నివేదిక, నిర్ణయానికి సంబంధించిన డాక్యుమెంట్ ప్రూఫ్ తప్పనిసరిగా మిగతా 2లో

# తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో నిర్వహించే సామాజిక తనిఖీ తూతూ మంత్రంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన 01-04-22 నుండి 31-03-23 11 నెలల కాలానికి ఈ నెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు సామాజిక తనిఖీ బృందాలు గ్రామస్థాయిలో ఉపాధి పనులు తనిఖీ చేసి నివేదిక సిద్ధం చేసి బహిరంగ సమావేశంలో చదివి వినిపించారు.11 నెలల కాలానికి ఉపాధి వేతనాలు 9 కోట్ల 55 లక్షల రూపాయలు, సర్వ శిక్ష అభియాన్ ప్రహరీ 2 లక్షల 19 వేల రూపాయలు, పంచాయతీరాజ్ సచివాలయ భవనాలు 12 కోట్ల 32 లక్షల రూపాయలు, మెటీరియల్ ఖర్చును తనిఖీ చేసి ఓపెన్ ఫోరంలో తనిఖీ బృందం వారు నివేదికలు చదివి వినిపించారు.సమావేశం ప్రారంభం కాగానే ప్రాజెక్ట్ డైరెక్టర్ మద్దిలేటి సమావేశానికి కూలీలు రాలేదని ఉపాధి సిబ్బందిపై మండిపడ్డారు.మండల వ్యాప్తంగా తనిఖీ బృందం వారు 10,87,581 రూపాయలు దుర్వినియోగంగా గుర్తించారు. డ్వామా పిడి మద్దిలేటి 70190 రూపాయలు రికవరీకి ఆదేశించడం జరిగింది. మండలంలోని నలుగురికి క్షేత్ర సహాయకులు వెయ్యి రూపాయలు చొప్పున 4000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది.ఈ



సందర్భంగా మండల అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కరువు మండల నేపథ్యంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 150 రోజులు పని దినాలు కల్పించాలని డ్వామా పిడి మద్దిలేటిని కోరారు.సామాజిక తనిఖీ పట్టుకొమ్మలైన గ్రామస్థాయి తనిఖీ కార్యకర్తలు లేకుండానే సామాజిక తనిఖీ నిర్వహించడం కోసమేరుపు.ఈ కార్యక్రమంలో రాయచోటి క్లస్టర్ ఏ.పి.డి.రవికుమార్, ఎం.పి.డి వో.వెంకట్రామ రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి ప్రకాష్, ఉపాధి హామీ అంబుడ్స్మన్ శివప్రసాద్, ఎస్.అర్.పి.బాస్కర్, ఏ.పి.వో.పెంచలయ్య, ఈ.సి.వేంకటపతి,ప్లాంటేషన్ సూపర్ వైజర్ ఆనంద్, విజయ్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది,టెక్నికల్ అసిస్టెంట్ లు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## సంబేపల్లి హైస్కూల్‌కు ల్యాప్‌టాప్, మైక్ సెట్ వితరణ



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 60 వేలు విలువచేసే ల్యాప్ టాప్, 29 వేలు విలువచేసే మైక్ సెట్ లను ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డికి ఎన్నారై భూషణం శశి భూషణ్ రాజు బుధవారం ఉదయం పాఠశాలలో అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన శశిభూషణ్ రాజు సంబేపల్లె నివాసి. ప్రస్తుతం ఈయన భార్య శశిరేఖ, పిల్లలతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్స్ గా స్థిరపడ్డారు. పాఠశాల పూర్వ విద్యార్థిగా పాఠశాలను తిరిగి సందర్శించడం, పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వడం తనకేంతో మధురానుభూతిని కలగజేస్తున్నదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు దుశ్యాలవులతో, పూలమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓలు రమాదేవి, శ్రీనివాసులు, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం నాడు రెడ్ రిబ్బన్ క్లబ్,ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిపారని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాసులు గారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసినటువంటి కౌన్సిలర్ కె.వెంకట సుబ్బయ్య కౌన్సిలర్ ఎస్.బాదల్ వల్లి గారు మాట్లాడుతూ సమాజంలో ఎయిడ్స్ మహమ్మారి వ్యాప్తి చెందకుండా ఉండాలంటే యువతలో వ్యాధి గురించిన అవగాహన కలిగి ఉండాలని,వైరస్ వ్యాప్తి చెందే విధానాన్ని,లక్షణాలను,నివారణ చర్యలను క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థినులు చిత్ర పటాల ప్రదర్శన ద్వారా ఎయిడ్స్ వ్యాధి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధీర,పి.ఆర్.ఒ.డా.సి.బాల నారాయణ,రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ డా.యు.శ్రీనీత, డా.కె.విజయలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్.పి.ఒ. శ్రీనివాసరెడ్డి,ఔట్రిచ్ వర్కర్ ఆశ,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు ప్రక్రియ పై దృష్టి సారించండి



**కలికిరి మేజర్ న్యూస్ :** ఓటర్ల నమోదు ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని తహసిల్దార్ జే.భాగ్యలత బిఎల్ ఓ లకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ తో పాటు బిఎల్ ఓలు మరియు వీఆర్వోల తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలికిరి మండలంలో 18 సంవత్సరాల పైబడిన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని తెలిపారు. ముఖ్యంగా కలికిరి మండల కేంద్రంలోని కళాశాలలో 18 సంవత్సరాల పైబడిన విద్యార్థులు అధికంగా ఉంటారని వారి వద్దకు వెళ్లి ఓటర్లను నమోదు చేయించాలని తెలిపారు. కలికిరి పట్టణంలో శ్రీనివాస డిగ్రీకళాశాల మరియు సీకాం డిగ్రీకళాశాలలో 18సంవత్సరాలు పైబడిన విద్యార్థులు ఉన్నందున వారిని కళాశాలల యాజమాన్యాల అనుమతితో దృవీకరణ పత్రాలు సేకరించి ఓటర్లుగా నమోదు చేయాలని కోరారు. అదే విధంగా ఓటరు నమోదుకు వచ్చిన ఫారాలను పరిశీలించి విచారించి దృవీకరించాలని తెలిపారు. ఓటరు నమోదు కొరకు వచ్చిన అప్లికేషన్ లను పెండింగ్ లో ఉంచరాదని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు, విఆర్ఓ లు పాల్గొన్నారు.

## చీరల పంపిణీ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రాజంపేట మండల పరిధిలోని పోలి పంచాయతీలో యస్ టి కాలనీ మరియు వడ్డీపల్లెలో టిడిపి నేత గంటా నరహరి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం చీరలు పంపిణీ కార్యక్రమం మండల కమిటీ లోని ఓబిలి మల్లికార్జున రెడ్డి, పసుపులేటి పెంచలయ్య, బూతు కన్వీనర్ వెంకటరమణ రాజు, మర్యా గ్రామస్తుల సమక్షంలో ఈ



కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు , మైనారిటీ నాయకులు షేక్ షాహిద్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలి గ్రామస్తులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు, ఈ గంటా నరహరి సేవా కార్యక్రమాల పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పారిశ్రామికరంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**(మొదటి పేజీ తరువాయి)** పారిశ్రామిక వాడలో వివిధ కంపెనీల స్థాపనకు 89 ప్లాట్స్ అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ పారిశ్రామిక వాడలో రూ.15.92 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా అంతర్గత రోడ్లు, స్లాబ్ కల్వర్టులు, స్ట్రోమ్ నీటి పారుదల, విద్యుత్ సౌకర్యం, ఇతర వసతులు కల్పించడం జరుగుతుంది. పరిశ్రమలను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లాలో ఇప్పటికే బి.కొత్తకోటలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్, పీలేరు మండలం గూడరేవులపల్లిలో సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడం జరిగింది. పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి చెందుతుంది. జిల్లాలో నూతన పరిశ్రమలను స్థాపించేందుకు అధికారులు పారిశ్రామికవేత్తలను






ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో తరచుగా పరిశ్రమల ఎగుమతులు మరియు ప్రోత్సాహక కమిటీతో జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి నూతన పరిశ్రమలను స్థాపించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులను మార్గదర్శకాలను అనుసరించి గడువులోగా ఆయా శాఖల ద్వారా అనుమతులు మంజూరు చేయడం జరుగుతోంది. ఇందుకు వివిధ బ్యాంకుల ద్వారా అర్హత మేరకు రుణ మంజూరు కూడా చేయడం జరుగుతుంది. ముఖ్యంగా వైయస్సార్ జగనన్న బడుగు వికాసం కింద ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన యూనిట్లను త్వరితగతిన స్థాపించేందుకు బ్యాంకు రుణాలను అందజేయడం జరుగుతుంది. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టవంతం చేసి జిల్లా ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పులులేని ఓటర్ జాబితా రూపొందించాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అతి ముఖ్యమైనదని18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఇందుకోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు డిగ్రీ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తో సమావేశం నిర్వహించి 18 సంవత్సరాలు నిండివారు ఇంకా ఓటర్‌గా నమోదు కాకపోతే అలాంటి వారికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఓటర్‌గా ఎన్రోల్ చేయించాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారీగా అర్హులైన ఓటర్లు వందశాతం నమోదు కావాలని ఇందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా ఓకే డోర్ నెంబర్లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉంటే వాటిని ఒకటికి రెండుసార్లు వెరిఫై చేసి జంక్ ఓటర్లను పక్కగా పరిశీలించాలన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వర్తిస్తే రాబోవు ఎన్నికలను సమర్థవంతంగా ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చునని అధికారులందరూసీరియస్‌గా తీసుకొని విధులు నిర్వహించాలన్నారు. డిఆర్వో సత్యనారాయణ, కె ఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికంగా బద్వేలు నియోజక అభివృద్ధికి బాటలు

**(మొదటి పేజీ తరువాయి)**ఏర్పాటు చేసిన నూతన ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు సంబందించిన శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్.. ముఖ్య అతిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... మైక్రో స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద జిల్లాలోని గోపవరం మండలంలో 68.49 ఎకరాల్లో ఏర్పాటవుతున్న నూతన ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 15.25 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదం తెలుపడం జరిగిందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెట్టుబడి భాగస్వామ్యంతో ఏర్పాటు కానున్న ఈ నూతన ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి.. ద్వారా రూ. 10.50 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులను, రూ. 4.75 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. గోపవరం నూతన ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధిలో భాగంగా అంతర్గత రోడ్లకు రూ.8.65 కోట్లు, వర్షపు నీటి డ్రైనేజీల కోసం రూ. 4.29 కోట్లు, విద్యుత్ సరఫరాకు గాను రూ.2 కోట్లు, అత్యవసర ముందస్తు వైద్య సదుపాయాలకు గాను రూ.30 లక్షలు కలిపి... మొత్తం రూ.15.25 కోట్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో వందలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందనున్నాయన్నారు. ఇప్పటికే జిల్లాలో గోపవరం, కోప్పర్తి, పులివెందులలో నూతన పరిశ్రమల స్థాపనతో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అందుతోందన్నారు. రాబోయే రోజుల్లో గోపవరం పారిశ్రామిక వాడ ద్వారా బద్వేలు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలోకి రానుందన్నారు. సెంచరీ ప్లై పరిశ్రమ ద్వారా గోపవరం ప్రాంతం ఇప్పటికే పారిశ్రామిక గుర్తింపును పొందిందన్నారు. జిల్లాను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## వివో ఈసీ సభ్యులకు శిక్షణ : ఏపీఎం శైలజా దేవి..



**వల్లూరు మేజర్ న్యూస్:** మండలంలోని గ్రామ సమైక్యల కార్యనిర్వాక కమిటీ సభ్యులకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నట్లు మండల సమైక్య ఏపీఎం శైలజ పేర్కొన్నారు. మొదటి రోజు నిర్వహించిన శిక్షణా తరగతులలో వచ్చే ఐదేళ్లలో సంస్థలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం గురించి వివరించారు. అదేవిధంగా బాల్య వివాహాలను అరికట్టడం అనే అంశాలపై కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీలు, మండల సమైక్య అధికారులు మండల సమేత కార్యనిర్వాక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ రవికి బెయిల్ మంజూరు



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల టీడీపీ ఇన్ ఛార్జి బీటెక్ రవికి బుధవారం కడప కోర్టుబెయిల్ మంజూరు చేసిందిరూ. 25 వేలు పూచీకత్తు పై బెయిల్ మంజూరు.రెండు నెలల వ్యవధిలో ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య వల్లూరు పోలీస్ స్టేషన్ లో హాజరు కావాలని మేజిస్ట్రేట్ ఆదేశించారు.కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచిపోరాదనీ మేజిస్ట్రేట్ తెలిపారు.కోర్టు షరతులను ఉల్లంఘించిన పక్షంలో బెయిల్ రద్దుకు అవకాశం ఉంటుందని కోర్టు తెలిపింది. బీటెక్ రవికి బెయిల్ రావడంతో పులివెందుల నియోజకవర్గ టిడిపి నాయకులు కడప సబ్ జైలు వద్దకు చేరుకున్నారు.

## ఈ మురికి తొలగించండి మహాప్రభో..



**వీరబల్లి మేజర్ న్యూస్:** సాక్షాత్తు వీరబల్లి లోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మెటికలు కిందనే ఉన్న మురికి కాలువ పూడిక తీయకపోవడంతో కాలువ నుండి దుర్వాసన వేయడమే కాకుండా అదే మురికి ప్రక్క నుంచి విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం జరుగుతుంది. నిత్యం అదే రహదారి లో వెళ్ళే అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయం ఎదుట వచ్చే ప్రజలు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక గ్రామపంచాయతీలో గ్రామం పంచాయతీ సెక్రెటరీ వున్నారా లేరా అన్న విధంగా కూడా పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధం అధికారులు చొరవ తీసుకొని మురికి కాలువలో పూడిక తీయించి దుర్వాసన నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్యాయత్నం

**మదనపల్లి క్రైమ్ మేదర్ న్యూస్ :**పిల్లల్ని కొడుతోందని భర్త మందలించడంతో మనస్తాపం చెందిన ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బుధవారం రాత్రి మదనపల్లి పట్టణం నీరుగట్టుపల్లిలో జరిగిన ఘటనపై టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.. స్థానిక మాయాబజార్లో ఉంటున్న చేనేత కార్మికుడు శ్రీకాంత్ భార్య రేఖ (29) పిల్లలు అల్లరి చేస్తున్నారని కొట్టడంతో భర్త మందలించాడు. దీంతో మనస్థాపం చెందిన ఆమె



ఇంట్లో ఉన్న మోల్డింగ్ కమ్మికి ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన భర్త భార్యను ఉరి నుంచి తప్పించి వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. అస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటోంది. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

# కెపీ ఉల్లి గడ్డలను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

### - ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డికి రైతుల వినతి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :**కె.పి ఉల్లిగడ్డలకు మార్కెట్ ద్వారా గాని నాఫెడ్ ద్వారా గాని కొనుగోలు చేయాలని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డికి ఉల్లి రైతులు వినతిపత్రం అందజేశారు. కృష్ణాపురం ఉల్లిగడ్డలు ఈరకం కేవలము ఎగుమతుల మీద ఆధారపడియున్నది. దీనికి విదేశీ మార్కెట్లో మంచి గిరాకీ ఉన్నది. కానీ రైతులు పండించిన పంటను, ఎక్స్ పోర్టు దారులకు కమీషన్ వ్యాపారస్తులనుండి రైతులు పండించిన పంటను ఎగుమతి దారులకు పంపుచున్నారు. కానీ ఈ కమీషన్ దారులు ముకుమ్మిడిగా సిండికేట్ గా ఏర్పడి తక్కువ రేట్లకు కొనుగోలు చేస్తున్నారు. 15 రోజులు క్రితం 10వేల రూపాయలు అమ్ముతుండగా ప్రస్తుతం 3000 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. 100 కెజీలు తీసుకోవాల్సిన గడ్డలను 130 కేజీల వరకు తీసుకెళ్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. గత్యంతరము లేక పండించిన పంటను పొలములో పెట్టుకోలేక ఈ కమీషన్ వ్యాపారుల మీద ఆధారపడి చాలా నష్టపోవుచున్నారు. ప్రస్తుతము వాతావరణ పరిస్థితుల వలన దిగుబడి గననీయముగా తగ్గినది. కావున మాయందు దయతలచి మార్క్ఫెడ్ ద్వారా గాని, నాఫేడ్ ద్వారా గాని కొనుగోలు చేయాలని రైతులు ఎమ్మెల్యేకు వినతిపత్రంలో వివరించారు.

## టిడిపి వారి ఓట్లను తొలగించడానికి ఆబ్జెక్ట్ చేసిన వారి వివరాలు తెలియజేయాలని ఆర్డీఓకి వినతి

### -టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**ఓటర్ వెరిఫికేషన్ పై రాజంపేట ఆర్డీఓ కార్యాలయంలో న బుధవారం నాడు ఏర్పాటు చేసిన పొలిటికల్ పార్టీస్ సమావేశంలో పాల్గొని ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పుల, తొలగింపులు, డూప్లికేట్, డబుల్ ఎంట్రీ, స్ప్లిట్టింగ్, బల్క్ షిఫ్టింగ్ ఓటర్స్‌పై వివరించి గతంలో సంబంధిత ఎవిడెన్స్ లు మరియు వినతి పత్రాలను మీకు అందజేశామని., వాటిని పరిశీలించి రెక్టిఫై చేయాలని కోరగా ఇప్పటివరకు అందులో 65% వరకు రెక్టిఫై చేశారని ఇంకా చేయాల్సినవి ఉన్నాయని ఆర్డీఓకి తెలియజేసిన మాజి ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అలాగే రాజంపేట నియోజకవర్గం పలు చోట్ల ఓటర్ల ఎదుర్కొంటున్న సమస్యలను దృష్ట్యా రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, వీరబల్లి, సుండుపల్లి మండలాల లో ఒక పోలింగ్ బూతులోని ఓట్లను మరో పోలింగ్ బూతులోకి మార్చుడానికి మరియు పోలింగ్ బూతులను మార్చుడానికి గతంలో ఇచ్చిన వినతులను పరిశీలించి పరిగణలోకి తీసుకొని వీలైనంత తొందరగా రెక్టిఫై చేయాలని అన్నారు.అలాగే రాజంపేట నియోజకవర్గంలో ఎక్కువ శాతం టిడిపి ఓటర్లను తొలగించడానికి ఫార్మ్ 7 ఆన్లైన్లో(అబ్జెక్ట్)అప్లై చేసిన వారి వివరాలను మరియు 2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఓటర్ లిస్ట్ విడుదల చేసిన తర్వాత నుండి ఆన్లైన్లో సబ్మిట్ చేసిన ఫార్మ్ 7 వివరాలను మాకు తెలియజేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు క్లస్టర్ ఇంచార్జీలు అద్దేపల్లి ప్రతాప్ రాజు, పసుపులేటి దుర్గాప్రవీణ్, జనసేన పార్టీ నేతలు రామా శ్రీనివాసులు, కోలాటం హరి ఇంకా పలు పార్టీల నేతలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు నిలయం మండల కార్యాలయాల సముదాయం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి ప్రజల సమస్యల పరిష్కారం కోసం సెక్రటేరియట్ తలపించే విధంగా అన్ని మండల కార్యాలయాలు ఒకే దగ్గర ఉండడం మండల ప్రజలు చేసుకున్న అదృష్టం అని ఖచ్చితంగా చెప్పవచ్చు కానీ ఇన్ని కార్యాలయాలు తాసిల్దార్ , ఎంపీడీవో ,మండల విద్యాశాఖ, వెలుగు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యాలయము,పంచాయతీ సచివాలయాల సముదాయము, గృహ నిర్మాణ శాఖ ,అంగన్వాడి సెంటర్,మండల లైబ్రరీ,వీఆర్వోల కార్యాల యము ఇలా అన్ని రకాల కార్యాలయాలకు ఈ ప్రాంతం కేంద్రం కానీ ఇక్కడ సౌకర్యాలు మాత్రం స్వల్పం. వచ్చిన ప్రజలు తమ సమస్యల కోసం అర్జీలు ఇవ్వడానికి కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి నీటి ఇక్కట్లు ఎక్కువగా ఉన్నాయి. అలాగే చిట్వేలి మొత్తం గ్రామాలలో కూడా విధి దీపాలు రాత్రిపూట పగలను తలపించే విధంగా ఉన్నాయి అనడంలో



అతిశయోక్తి లేదు కానీ దురదృష్టం ఏంటంటే అన్ని మండల కార్యాలయాలు ఒకే దగ్గర ఉన్న అక్కడ ఉన్న విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు కూడా లేకపోవడం మందు బాబులకు ఇది మంచి అవకాశం అయినది .రాత్రిపూట మందుబాబులు దర్జాగా ఇక్కడ సేవిస్తున్నారు అన్నది విశ్వసనీయ సమాచారం దురదృష్టం కార్యాలయాలకు అన్నిం టికీ కూడా ఒక్క వాచ్మెన్ కూడా లేకపోవడం ముఖ్యంగా ప్రహరీ పూర్తి చేసి గేటును ఏర్పాటు చేయలేకపోవడం వీటి పైన స్థానిక నాయకత్వం గానీ ప్రభుత్వ అధికారులు కానీ దృష్టి పెట్టలేకపోవడం బాధాకరమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ పరిసరాలను పరిశుభ్రతను పాటించి ఈ ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చేయగలరని ప్రజలు విన్నవించుకుం టున్నారు. స్వచ్ఛంద సంస్థలకు సమాజ సేవకులు కు నిలయమైన చిట్వేలి ప్రాంతం మండల కార్యాలయాల సముదాయంలో ప్రజలకు మంచినీటి సదుపాయం కల్పిస్తారని కల్పించమని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికీ కార్యాలయాల పరిసర భాగాలు అపరిశు భ్రతకు ఆనవాళ్లుగా ఉన్నాయి అనడంలో సందేహమే లేదు వర్షాకాలంలో ఎక్కడ నీరు నిల్వ ఉన్న పరిశుభ్రతకు సరిగా లేకపో యినా బ్యాక్టీరియాలు దోమలు వృద్ధి చెంది వ్యాధులను బారిన పడే ప్రమాదం ఉంది కాబట్టి పరిశుభ్రతను పాటించాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

# వివాహ వేడుకలో టిడిపి నేత సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి, మేజర్‌న్యూస్:** రాయచోటి పట్టణంలోని ప్రీతమ్ కళ్యాణ మ ండపంలోబుధవారంజరిగిన గాలివీడు మండలం గోరాన్ చెరువు గ్రా మ ంకరిమిరెడ్డిగారిపల్లెవాస్తవ్యులుకుర్రపోతులఈశ్వరయ్య కుమార్తె సం ధ్య,నవీన్‌కుమార్‌లవివాహవేడుకల్లోమాజీటీటీడీపాలకమండలి సభ్యు లు, రాయచోటినియోజకవర్గతెలుగుదేశంనాయకులుసుగవాసి ప్రసాద్ బా బు పాల్గొనివధూవరులనుఆశీర్వదించివివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు ఇంటర్వ్యూలు

**ప్రొద్దుటూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో తపాలా జీవిత బీమా డైరెక్ట్ ఏజెంట్ల నియామకం కోసం నేడు ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తపాలా సూపరింటెండెంట్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై 18 నుంచి 50 ఏళ్ల వయసు గల నిరుద్యోగులు,స్వయం ఉపాధిగలవారు, అంగన్వాడీ వర్కర్లు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు అర్హులని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు తపాలా జీవిత బీమా డెవలప్మెంట్ ఆఫీసర్ సత్యనారాయణ సెల్ నంబర్ 8498977463 సంప్రదించాలని కోరారు.

# రేపు ఎల్లుండి పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని పలు గ్రామాలలో రేపు అనగా, గురువారం, 30.11.23 న ఉదయము 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు 33 కెవి లైన్ వర్క్ ఉన్న కారణంగా 33/11 కేవీ వెలిదండ్ల సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ కర్నపాపయ్య పల్లి ఫీడర్ కు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. అలాగే 1.12.23 తేదీన, అనగా శుక్రవారం 33 కెవి పార్నపల్లి ఫిడర్ పరిధిలోని కర్నపాప య్యపల్లి, వెలిదండ్ల, పార్నపల్లి మరియు కె. చెర్లోపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని లింగాల విద్యుత్ ఏఈ రమేష్ బాబుతెలిపారు.ఏదైనారైతుపరంగామొక్కలు నాటుకునేది ఉంటే విద్యుత్తు అంతరాయం తర్వాత నాటుకోవాలని ఏఈ రమేష్ బాబు పేర్కొన్నారు.

# వేరు వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కడుపునొప్పి తాళ లేక ఒకరు మద్యం మత్తులో మరొకరు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పలపడి బుధవారం స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేరారు. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం.. పట్టణంలోని సైదాపేట లో కాపురం ఉంటున్న మస్తాన్ కొడుకు కాలేషా 28 మద్యం మత్తులో విషం తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి అతన్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించారు. అలాగే మండలంలోని చీకిల బైలుకు చెందిన మమత ముట్టు కడుపునొప్పి తల లేక మనస్థాపనతో విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబీకులు చికిత్స కోసం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది. పై రెండు ఘటనలపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రెవెన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

### రెవిన్యూ వెల్ఫేర్ తోపాటు ప్రజలకు నాణ్యమైన ఇంధన సదుపాయం – జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** రెవెన్యూ సంక్షేమంతో పాటు ప్రజలకు నాణ్యమైన సదుపాయం కల్పిం చేందుకు రెవెన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అన్నారు.బుధవారం స్థానిక పోస్ట్ ఆఫీస్, కార్యాలయ సమీపంలో రెవెన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి విజయ్ రామరాజు మాట్లాడుతూ... రెవెన్యూ వెల్ఫేర్ సంబంధించి ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో రెవెన్యూఅధికారులతో చర్చించి రెవిన్యూ సంక్షేమానికి ఒక ఆక్టివిటీ ని చేయదలచి పోలీస్ మరియు ప్రిజన్స్ శాఖల లాగా రెవిన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ పెట్రోల్ బంక్ ద్వారా రెవెన్యూ సంక్షే మంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఇంధనమును అందించేందుకు దోహద పడుతుందని, ప్రజలు సదుపాయాన్ని వినియోగించు కోవాలని అన్నారు. అలాగే జిల్లాలో మిగతా ప్రాంతాలలో కూడా ఇదే విధమైన రెవెన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్స్ (పెట్రోల్ బంక్)లను ఏర్పాటు చేసే విధంగా రెవెన్యూ డివిజనల్ అధికారులకు సూచిం చారు. తొలుత జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కటింగ్ చేసి రెవెన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్స్ (పెట్రోల్ బంక్)ను ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, కడప ఆర్డిఓ జి ఆర్. మధుసూదన్, బిపిసిఎల్ స్టేట్ హెడ్ అచ్మాన్ త్రేహాన్, బిపిసిఎల్ ట్రేజరీ మేనేజర్ మనోజ్ కన్నారిల్, తహసిల్దార్ శివరామిరెడ్డి ఇతర రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఛీఫ్ ఇన్ స్పెక్టర్‌గా గోవర్ధనరెడ్డినికొనసాగించాలి

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందులడిపోఇంచార్జ్ సీ.ఐ.గ బాధ్యతలు చేప ట్టినకే.గోవర్ధన రెడ్డి నిమరికొంత కాలం పాటు సి.ఐ.గాపులివెందులలోనేకొనసాగించాలని ఆర్.టీ.సీ ఉద్యోగులుకోరుతున్నారు.కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారికార్యాలయంలో కార్గో ఇన్చార్జిగా పని చేస్తున్న గోవర్ధన రెడ్డినిఈ డి.గిడుగు వెంకటేశ్వం రావుపులి వెందుల.సి.ఐ.ఇంచార్జ్ గానియమించిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో గోవర్ధనరెడ్డి డిపో సమస్య లపైదృష్టిసారించిబస్సుల కండీసన్, మరియు ఇందనం ఆదా, అలాగే డిపో ఆదాయం పై ప్రత్యేక దృష్టి పెట్టికృషి చేస్తున్నార నివు ద్యోగులు. ప్రశంసి స్తున్నారు. అలాగే డ యల్ యువర్.డీ.ఎం కార్యక్ర మంనిర్వహి స్తూ ప్రజల నుంచి సమస్యలను తెలు సుకొని వెంటనే స్పందిం చిబస్సుల రాక పోకలు సిబ్బ ంది పనితీరునూ పర్యవేక్షి స్తున్నట్లువుద్యోగులు అను కుంటున్నారు.ఏది ఏమైన ప్పటికీ. మరీ కొంత కాలం పాటుగోవర్ధనరెడ్డిని సీ.ఐగా పులివెం దులలో నేవి ధులునిర్వహించే లచేయా లనివై. ఎస్.ఆర్.అసోసి యే షన్ నేతలు. వై.ఎస్.మనోహరరెడ్డి, వల్లేపు వరప్రసాద్ దృష్టికి. తీసుకెళ్లి నట్లు పక్కా సమా చారం. ఏది ఏమైనప్పటికీ ఆయనే కొనసాగించాలని ఉద్యోగులు కొడుతున్నారు.

# మదనపల్లెకు విచ్చేసిన ఏపీ సీఎం క్రైస్తవ సలహాదారు డాక్టర్ ఫాదర్ ముద్దా బాలస్వామి

### – ఘనస్వాగతం పలికిన బోనాసి జాన్ బాబు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా మదనపల్లె రాయచోటికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్రైస్తవ సలహాదారుడు డాక్టర్ ఫాదర్ ముద్దా బాలస్వామిని అన్నమయ్య జిల్లా క్రైస్తవ విభాగం వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు పుష్ప గుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్రైస్తవ సలహాదారులు డాక్టర్ ఫాదర్ ముద్దా బాలస్వామిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.అన్నమయ్య జిల్లాలో ఉన్న క్రైస్తవ సంఘాలకు చర్చి పాస్టర్లకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని,ఆరు నియోజకవర్గాలలో క్రైస్తవులకు సమాధుల స్థలాలు కేటాయించాలని,ఇళ్లు లేని క్రైస్తవ పాస్టర్లకు ఇండ్లు కేటాయించాలని,మూడో విడత గౌరవ వేతనం దరఖాస్తుల విషయంలో పాస్టర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులను ఆదేశించాలని,మదనపల్లిలో జరుగబోవు క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని డాక్టర్ ఫాదర్ ముద్దా బాలస్వామికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పరిష్కారం కాకుండా పెండింగులో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.



# ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం



**కలసపాడు మేజర్ న్యూస్:** బి. కోడూరు మండలంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యనిర్వా హక కార్యదర్శి, డి కోడూరు మండలం ఇంచార్జ్ రామలక్ష్మయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ నుసిమి గౌస్ పీర్ మాట్లాడుతూ రామసముద్రం, అక్కుపాలెం, బి కోడూర్, గుంతపల్లి గ్రామాలలో పోరుమామిళ్ల టౌన్ విజన్ కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో డిసెంబర్ 6న జరుగు బహుజన రాజ్యాధికార చైతన్య సభ కరపత్రాలను పంపిణీ చేస్తూఎన్నో ఏళ్లుగా అగ్రకుల పార్టీలు అధికార దాహం తో పేద ప్రజలను మత్తులోముంచి, పేదరికాన్ని ఆసరగా చేసుకొని,డబ్బులు ఎర గా వేసిఓట్లు దండుకొని, రాజ్యాధికా రం తమ గుప్పిట్లో పెట్టుకొని మన నోట్లోమట్టిగొట్టి,కులాలు గా, మతాలు గా,వర్గాలుగా,విభజించిఉచిత పథ కాల తో మనల్ని మభ్యపెట్టి...వాళ్ళు రాజభోగాలుఅనుభవిస్తూ,మనల్ని బిచ గాళ్ళుగా మార్చేశారు.ఇన్నాళ్లు బహు జన రాజకీయాలకు బలమైన నాయకుడు లేక, వెలి బోయిన మన రాజకీయాలకుఊపిరి పోయ డానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బొక్క పరంజ్యోతి , కడప జిల్లా ఇన్చార్జ్ సగిలిగురప్ప బహుజన యువ నాయకులకు అవకాశం ఇచ్చారు.మనం అంటే ఏంటోమన ఐక్యత ఏంటోఈ రాష్ట్ర రాజకీయాలకు రుచి చూపించాల్సిన తరుణం ఆసన్నమైంది ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ప్రజలందరూ ఒక సమూ హంగా ఏర్పడి మీ అమూల్యమైన ఓటు బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేయండి వేయించండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సావిత్రిభాయ్ పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే, ఛత్రపతి శివాజీ మహారాజ్, పెరియార్ రామస్వామి, సంతు రవి దాస్, సాహు మహారాజ్ ,కొమరం భీమ్, అబ్దుల్ కలాం లాంటి ఎందరో మహనీయుల ఆశయ సాధనకై కృషి చేస్తూ,భారత రాజ్యాంగమే మ్యానిఫెస్టో గా,మన భవిష్యత్తు కోసం పోరాడుతున్న,బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకే ఓటయ్యండి. రాజ్యాంగం లోని ఆర్టికల్స్ ని ఒక్కొక్కటిగా మారుస్తూ మనకు మన ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్నా బీజేపీ, వైసిపి, టిడిపి,75 సంవత్సరాలనుండి మనల్ని మోసం చేసిన కాంగ్రెస్ మన పేద జాతులను అధోగతి పాలు చేస్తున్నఈరాజకీయాపార్టీలను బొంద పెట్టి,ప్రజాస్వా మ్యానికి ఊపిరి పోస్తున్న"" బహుజన్ సమాజ్ పార్టీ ""ని బలపరచండి. మహనీయులు మనకోసం, మన ఆత్మగౌరవం కోసం, మనల్ని ఎప్ప టికైనా పాలకులను చేయాలని తపించిన ఆశయం కోసం.... వారు కన్న కలలను నిజం చేసినప్పుడే మనం మన మహా పురుషులకు ఇచ్చే నిజమైన ఘన నివాళి. అని ప్రజలకు తెలియజేశారు

# ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి





**మైదుకూరు మేజర్‌న్యూస్ :**
మైదుకూరు మున్సిపాలిటీపరిధిలోని 6వార్డులో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్నమైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ6,7 వార్డుల లో 22 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందన్న ఎమ్మెల్యే సచివాలయం ఎదుట లబ్ధిని చూపించే బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఈ రెండు వార్డులలో సీఎం జగన్ అమలు చేస్తున్న అమ్మఒడి పథకం కింద 1 కోటి 66 లక్షల రూపాయల లబ్ధి చేకూరిందన్న ఎమ్మెల్యే.వసతి దీవెన క్రింద 1 కోటి 9 లక్షల రూపాయల లబ్ధి చేకూరిందని చెప్పిన మాట ప్రకారం విడతల వారిగాఅవ్వ తాతలకు 3000 రూపాయల పెన్షన్ ఇస్తున్న ఘనత సీఎం జగన్ దే అన్న ఎమ్మెల్యేపెన్షన్ కోసం 6,7 వార్డుల అవ్వ, తాతలకు మూడు కోట్ల 61 లక్షల రూపాయల లబ్ధి చేరిందనిచేసిన అభివృద్ధి కార్యక్రమాలనుచూపించి ఓట్లు అడిగే దమ్ము వైసిపి పార్టీకి ఉందన్న ఎమ్మెల్యేరఘురామిరెడ్డి అన్నారు. పొత్తులు లేకుండా ఎన్నికలలో పోటీ చేశారు. సత్తా చంద్రబాబు కు లేదుపేదవారికి సంక్షేమ కోసం ఇస్తున్న డబ్బులను అప్పులు పంచినట్లు పంచుతున్నారని టిడిపి వారు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని4 సంవత్సరాల కాలంలో చంద్ర బాబు కనీసం ఒక పేదవాడికైనా ఇల్లు కట్టించాడా అని ప్రశ్నించిన ఎమ్మెల్యే పేదవారికోసం ఇల్లు కాదు సీఎం జగన్ గ్రామాలను నిర్మిస్తున్నాడు అనిచంద్రబాబు కాలంలో ప్రజలకు మంచి జరిగిందా సీఎం జగన్ ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరిగిందాఅని ప్రజలే గుర్తించాలని చంద్రబాబు నాయుడు ఇస్తున్న అబద్ధపు హామీలను ప్రజలు నమ్మరని రైతులకు రుణమాఫీ చేస్తానని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని,ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలో ప్రజలే ఆలోచించాలని కోరిన ఎమ్మెల్యేసీఎం జగన్ పాలనలో ప్రజలకు మంచి జరిగింది అనిపిస్తేనే ఓట్లు వేయాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు మంచి జరిగితేనే ఓట్లు వేయమని అడిగే దమ్ము టిడిపి నాయకులు కూడ ఉందా అని ఎమ్మెల్యే ప్రశ్నించడం జరిగింది.

# ఎస్ఆర్ఐటి కళాశాలలో గెస్ట్ లెక్చర్



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజ నీరింగ్ కళాశాలలో బుధవారం అనంతపురం జేఎన్టీయూఏ కళాశాల కో ఆర్డినేటర్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ డాక్టర్ ఏపీ.శివ కుమార్ చేత ఇంజనీరింగ్ టెక్నాలజిస్ ఇన్ ఆర్చిఫియల్ ఇంటింజెన్స్ అను అంశంపై బి.టెక్ మూడవ, నాలుగవ ఏడాది అన్ని విభాగాల విద్యార్థులకు గెస్ట్ లెక్చరర్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా పాండురంగన్ రవి తెలిపారు.ఈ సందర్బంగా శివకుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్లేస్ మెంట్స్, కెరీర్ గైడెన్స్, ఎమర్జింగ్ టెక్నాలజి అం శాలపై విద్యార్థులకు వివరిం చారు. అనంతరం సిఎస్ఈ హెచ్ ఓడి డా వై.సుబ్బారెడ్డి మాట్లాడుతూ భవి ష్యత్‌లో ఇంటర్యులనుఎదుర్కోవడానికిగెస్ట్‌లెక్చర్‌అంశాలు ఉపయోగపడతా యన్నారు. కళాశాలచైర్మన్‌బసిరెడ్డిరాజేశ్వరరెడ్డి,వైస్‌ప్రెసిడెంట్‌వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్‌వీరకళ్యాణ్‌రెడ్డిగెస్ట్‌లెక్చరర్లను సద్వినియోగం చేసు కోవాలనివిద్యార్థులకు సూచించారు. హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే పరమావధిగా జగనన్న పరిపాలన

– ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని రెండవ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోప్రజాసంక్షేమమే పరమా వధిగా జగనన్న పరిపాలన సాగుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి– సంక్షేమం రెండు కళ్ళుగా , ఆ దిశగా పరిపాలన ముందుకు దూసుకెళ్తుంది అన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలోనైనను ఏవైనా సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే కేవలం ఆ పార్టీకి సంబంధించిన వారికి సంక్షేమ పథకాలు దక్కేవని, ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాజకీయాలకుఅతీతంగా ,ప్రాంతాలకు అతీతంగా, కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే అది కేవలం జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు నిదర్శనం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్‌డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష , చిన్నురాజశేఖర్,రంగసముద్రంపంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాషా, పోరుమామిళ్ల పంచాయతీ వైస్ సర్పంచ్‌రాళ్లపల్లిరవికుమార్, రాళ్లపల్లె నరసింహులు, ఎంపీడీవో వరప్రసాదరావు, ఎంపిటీసీలు, వార్డు నెంబర్లు, వాలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం...

పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయ చంద్రారెడ్డి..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండలం బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీ దిగువపల్లి దళితవాడ కు చెందిన ముక్కోళ్ల సుధాకర్ గత కొద్ది రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స చేయించు కుంటున్నారు. ఇప్పటికే దాదాపు పది లక్షల రూపాయలు పైగా ఖర్చు చేసి వైద్యం చేయించుకున్నారు. సుధాకర్ ఆరోగ్య దుస్థితిని స్థానిక నాయకులు పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన స్పందించి బుధవారం దిగువపల్లి దళితవాడకు స్థానిక నాయకులతో కలసి వెళ్లి బాధితునికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంత్రి గిరిధర్ రెడ్డి, తరుగు శివారెడ్డి ఎంపీటీసీ అప్పిరెడ్డి, యుగంధర్ రెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి, చిటీకి శివారెడ్డి, దాదం లోకనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, బి శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,ఎర్రం రెడ్డి, శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఆధ్వర్యంలో 'జీవన్ ఉత్సవ్' కొత్త పాలసీ ప్రారంభ వేడుకలు

- ప్రజలు కోరుకునే అన్ని రకాల లాభాలున్న పాలసీ ' జీవన్ ఉత్సవ్'
- తొలి రోజు స్పందనే మార్కెట్లో పాలసీ సక్సెస్ కు నిదర్శనం
- ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** ప్రజలు ఎలాంటి లాభాలున్న పాలసీ కోరుకుంటారో, అలాంటి పాలసీ ఎల్ఐసి ఈరోజు జీవన్ ఉత్సవ్ పేరుతో విడుదల చేసిందని, అందుకే దీనికి మార్కెట్లో అపూర్వమైన స్పందన తొలి రోజే లభించిందని సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ అన్నారు. ఆయన ఈరోజు కడప డివిజనల్ ఆఫీస్ ఆవరణలో 'జీవన్ ఉత్సవ్ పాలసీ' వేడుకలను జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఎల్ఐసి సిబ్బంది కూడా ఈ పాలసీ తీసుకోవడానికి తొలిరోజే ఆసక్తి చూపడం 'జీవన్ ఉత్సవ్' పాలసీ ప్రత్యేకతకు ఉదాహరణ అన్నారు. కేవలం ఐదేళ్లపాటు అంటే తక్కువ కాలం ప్రీమియం చెల్లించే వెసులబాటు వుందని, 90 రోజుల పసితనం నుంచి 65 సంవత్సరాల వయసు వరకు ఈ పాలసీ ఇస్తామని అన్నారు. 18 సంవత్సరాలు వయసు దాటాక ఆదాయ ప్రయోజనం పొందవచ్చని అన్నారు. ఎంచుకునే డెఫర్మెంట్ పీరియడ్ ను బట్టి సర్వైవల్ బెనిఫిట్ లు ప్రారంభమవుతాయని అన్నారు. జీవితాంతం బీమా రక్షణ ఉంటుందని అన్నారు. అదనపు ప్రీమియం చెల్లిస్తే యాక్సిడెంట్, టర్మ్ రైడర్, క్రిటికల్ ఇల్ నెస్ బీమా మొత్తాలు కూడా అదనంగామరణానంతరం పొందవచ్చని అన్నారు. ఈ పాలసీ కింద లోన్, విత్ డ్రావల్ సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ప్రీమియం చెల్లింపు కాలంలో ప్రతి ఏటా బీమా మొత్తానికి అదనంగా వెయ్యికి 40 రూపాయల చొప్పున గ్యారెంటీడ్ అడిషన్ పాలసీలో కలుస్తుందని అన్నారు. ఇన్ని మంచి లాభాలున్న 'జీవన్ ఉత్సవ్' పాలసీని ఎవరూ వదులుకోవద్దని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. తొలి రోజే స్పందించి తమ పేరిట పాలసీలు తీసుకున్న సిబ్బంది స్వర్ణకుమారి, సుభాషిణి, సుబ్రమణ్యం లను ఎస్ డి ఎం ప్రత్యేకంగా సన్మానించారు.ఈ ప్రారంభ వేడుకలో మార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్రావు, మేనేజర్ సేల్స్ శ్రీనివాస్, ఇతర డివిజనల్ మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, ఆనందరావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పాలసీ బ్రోచర్లను ప్రదర్శిస్తూ సిబ్బంది హిప్ హిప్ హుర్రే నినాదాలు చేశారు.

# కడప ఎపి ఐఐసి జోనల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన జె.నాగరాజ



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :**
కడప, నవంబర్ 29:కడప జిల్లా ఎపి ఐఐసి జోనల్ మేనేజర్‌గా జె. నాగరాజ బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లా పరిశ్ర మల శాఖ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నాగరాజ ప్రభుత్వ ఆదేశాల మేరకు కడప జిల్లా ఎ పి ఐఐసి జోనల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా, బుధవారం ఉదయం గౌరవ జిల్లా కలెక్టర్ విజయ రామరాజుని గౌరవ పూర్వకంగా కలిశారు.బాధ్యతలు చేపట్టిన నాగరాజకుజిల్లాకలెక్టర్‌తగు సూచనలు చేశారు. అనంతరం, జోనల్ మేనేజర్ నాగరాజ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు తాను బాధ్యతలు చేపట్టానని, కడప జోనుకు సంబంధించి ఎక్కువ పరిశ్రమలు వచ్చేలా, ఎక్కువమందికి ఉపాధి అవకాశాలు దొరికేలా కృషి చేస్తానని అన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంపాల్గొన్న బొజ్జరోశన్న

**కాశి నాయన మేజర్ న్యూస్ :** జిల్లా శ్రీ కాశినాయన మండలం ఇటుకలపాడు గ్రామంలో ఆయన బాబు సూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొ న్నారు అభ్యర్థి గ్రామ ఉండే వారితో మాట్లాడుతూ 2024 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చాక ప్రతిఒక్కరికిమహిళకుఅన్నివేళలాప్రభుత్వంముందు ంది అన్ని వేళలమనటిడిపి ప్రభుత్వం సహక రిస్తుందని ప్రతి ఒక్కపేదదళితుడుకార్యకర్త అన్ని వేళలో సహాయ స హకారాలుఅందివ్వాలనిరాబోయేప్రభుత్వంతెలుగుదేశం ప్రభుత్వమే అని ఆయన బద్వేల్ టిడిపి అభ్యర్థి బొజ్జ రోశన్న ఆయన ప్రసంగించారు బద్వేల్ నియోజ కవర్గ యు వకులుమాజీఎంపిటిసిసగిలిరవిబొజ్జ చిన్న కమలాపురం ప్రభాకర్‌బొజ్జరాజగోపాల్‌దాసరపల్లెరమేష్ నాలుగు కుంట్లదానం బొజ్జ కార్తిక్ బొజ్జ గోపన్న ఆ గ్రామ కమిటీ సభ్యుడు మద్దూరుయేసయ్యతదితరపాల్గొని విజయవంతం చేశారు



# కలసపాడు మండల అభివృద్ధికి కృషి చేస్తా: ఎంపీపీ నిర్మలాదేవి



**కలసపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడు లోని బుధవారం ఎంపీడీవో కార్యాలయం నందు మండల అధ్యక్షులు బోధన బోయిన నిర్మలా దేవి ఎంపీడీవో మహబూబ్ బి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోని ప్రజా సమస్యలపై చర్చించారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలని అధికారులకు సూచనలు అందించారు.. మండలంలోని ప్రభుత్వం గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు..ప్రధానంతరంమండలఅధికారులువైద్యాధికా రులుజడ్పిటిసి అంకన్నగారిగురువిరెడ్డిసర్పంచులుమండలఎంపిటిసిలుకోఆప్షన్ మెంబర్, అన్నిశాఖలఅధికారులు,గ్రామపంచాయతీ,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రదాత సీఎం జగన్ మోహన్ రెడ్డి





**వేముల మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాల ప్రదాత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, కరోనా సమయంలో సైతం సంక్షేమ, అభివృద్ధి పథకాలు పరుగులు పెట్టించిన ఘనత ఆయనకే దక్కుతుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో గ్రామాల్లో 80శాతం కుటుంబాలకు లబ్ధి చేకూరిందని వైకాపా వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబ శివారెడ్డి,వేముల మండల అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ లు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం వేముల మండలంలోని స్థానిక వి.కొత్తపల్లె గ్రామ సచివాలయంలో ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి అధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,వేముల మండల అధ్య క్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ చందా నీలవతి,కొత్తపల్లి సర్పంచ్ గంగరాజు, గొందిపల్లి సర్పంచ్ రామాంజ నేయులు,రెండోవ వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,సచివాలయం మండల కన్వీనర్ వర్ర రవీంద్రా రెడ్డి,మాజీ జెడ్పీటీసీ మోరం రెడ్డి రాజ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో నిరు పేదలు లబ్ధి పొందా రన్నారు. వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి వద్దులకు, వికలాంగులకు ప్రతినెలా 1వ తేదీన పింఛన్ అందించడంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు. సంక్షేమ పథకాలను వివరించడంలో వలంటీర్ల పాత్ర కీలకమని ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించాలని సూచించారు. అనంతరం వలంటీర్లకు సర్వే కిట్లను పంపిణీ చేసి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరించారు,అలాగే జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి సొంత నిధులతో వౌలంటర్ల కు బయోమెట్రిక్ ఏర్పాటు చేయగా,వాటిని వారు అంద జేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వై .విజయ భాస్కర్,బండల కొండారెడ్డి,శ్రీను,సుబ్బారెడ్డి కార్యకర్తలు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాల విద్యార్థినీలకు ఇందిరాగాంధీ ఉపకార వేతనాలు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.సి.ఏ మరియు ఎం.బి.ఏ విద్యార్థులకు జాతీయస్థాయి ఉపకార వేతనాలయిన యూ.జి.సి సింగల్ గర్ల్ చైల్డ్ ఇందిరాగాంధీ స్కాలర్షిప్ లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఎం.బి.ఏ చివరి సంవత్సరము చదువుతున్న గొండుపల్లి పల్లవికి రూ.78,000.00 మరియు ఎం.సి.ఏ చివరి సంవత్సరము చదువుతున్న పల్లె చంద్రావతికి రూ.36,200.00 స్కాలర్షిప్ పొందినట్లు ఆయన అన్నారు.ఉపకారవేతనాలు అందుకున్న విద్యార్థినిలను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ షైక్ మౌలాలి మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# మళ్లీ జగన్ ఆంధ్రకుఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న మేడా

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలోని ఎర్రబెల్లి సచివాలయం వార్డు కౌన్సిలర్ రఘురాం రెడ్డి కళావతి వారి అధ్యక్షతన జరిగి నటువంటి మళ్లీ జగన్ ఆంధ్రకు ఎందుకు కావాలంటే కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా హాజరైన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకటమల్లికార్జున్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభనుఉద్దేశించిమాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ప్రజలకు చెప్పిన హామీల్లో 98% హామీలను నెరవేర్చారు నవరత్నాలు పథకాలను ప్రవేశపెట్టి అమ్మఒడి, జగనన్న విద్యా దీపన, వసతి దీవన, వైయస్సార్ చేయూత, వైయస్సార్ పెన్షన్, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ రైతు భరోసా, నాడు నేడు, పేదలందరికీ ఇల్లు, పెన్షన్ పెంపు, పథకాలను ప్రవేశపెట్టారు రాజంపేట నియోజకవర్గంలో దాదాపు 1215 కోట్లు ఖర్చు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు కృష్ణారావు యాదవ్ రాజంపేట జెసిఎస్‌కన్వీనర్ వద్దే రమణరాజంపేట వార్డు కౌన్సిలర్లు పసుపులేటి సుధాకర్ ,నవీన్ శెట్టి , చంద్రశేఖర్ రెడ్డి రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ వద్దే శ్రీను సత్యాల రామకృష్ణ, హాజముద్దీన్ , మలిశెట్టి శ్రీరాములు, రాజేష్ , నందలూరు మండలం వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు నాగేంద్ర , ఉదయ్ భాస్కర్‌రెడ్డి ,ఏడుకొండలు సురేష్ , వాలంటీర్లు గృహ సాధువులు పాల్గొన్నారు.

# రామాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన సాయి వికాస్ రెడ్డి

రైల్వే కోడూరు మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు మండలం ఉర్లగడపోడు పంచాయతి బాలిరెడ్డిపల్లి వైఎస్సార్ నగర్ హరిజనవాడ లో నూతనంగా నిర్మి స్తున్న రామాలయం దేవాలయానికి బుధవారం ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత, ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలి రెడ్డిపల్లికి చెందిన ఓబుల్ రెడ్డి, బాబు రెడ్డి,బల్లుసుబ్బయ్య,మూరముట్లనరసయ్య,బల్లుగోవర్ధన్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,ముకావారిపల్లిసర్పంచ్ ఆరవ శ్రీధర్, సాలవ రమణ రాజు, పెంచలయ్య, అమృతల వెంకటేష్, పోలసాని సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో బుధవారం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి కడప నగరం చిన్నచౌక్ రెడ్డి కాలనీకి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ శ్రీ బండి పిచ్చి రెడ్డి సతీమణి శ్రీమతి విజయ కుటుంబ సభ్యులు 1,00,116 రూపాయలు విరాళం అందజేశారులి వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ గండి క్షేత్రములో నిత్యాన్న దానంనిర్వహిస్తున్నట్లుతెలుసుకుని తన వంతుగా విరాళం ఇచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలి

## – అధికారులకు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచన

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం,బైపాస్ రోడ్డు మార్గాన్ని ప్రభు త్వం విస్తరణ చేస్తోంది.దీంతో జహా చేనేత నగర్,మంజునాథ కాలనీ, వాల్మీకి నగర్,గురుకుల పాఠశాలకు,కాలనీ వాసులకు ఇబ్బందికరంగా మారింది. ఆయా కాలనీవాసులు విన్నపం మేరకు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం నాయకులు షాజహాన్ బాషా అక్కడికి చేరుకొని కాలనీ వాసులకు అసౌ కర్యంగా వేస్తున్న రోడ్డును పరిశీలించి వెంటనే ప్రజలకు అనుగుణంగా వేయాల్సిందిగా ఆర్ అండ్ బి శాఖ వారితో మాట్లాడారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా స్థానికుల ఇబ్బం దులను అధికారులు పరిగణలోకి తీసుకోవాలన్నారు.ఈ కాలనీలలో చాలా మంది సామాన్య ప్రజలు జీవిస్తున్నారన్నారన్నారు.వెంటనే వారిసమస్యలనుపరిష్కరించి,ఇబ్బందులు లేకుండాచూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట టిడిపి నాయకులు కాలనీవాసులు ఉన్నారు.



# రైల్వే కోడూరు మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** వికసిత్ భారత్ సంకల్పయాత్రలో బుధవారం రాజంపేట పార్లమెంటు పరిధిలోని కోడూరు నియోజకవర్గం కోడూరు మండలంలో గుండాలపల్లి, తిమ్మిసెట్టీ పల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి మోడీ గ్రామస్థాయిలో ప్రజలకు అందజేసిన పథకాల గురించి కోడూరు మండల నోడల్ ఆఫీసర్ వివరించారు. నోడల్ ఆఫీసర్ తో పాటు మండలంలోని జలజీవన్ ఆర్డబ్ల్యూఎస్ వాళ్లు, ఐసిడిఎస్ వాళ్ళు, అగ్రికల్చర్ వాళ్ళు, హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళ, బ్యాంకు మేనేజర్స్ పాల్గొని అన్ని పథకాలపై పూర్తి అవగాహన ప్రజలకు కల్పించే సమయంలో గుండాల పల్లి గ్రామానికి సంబంధించిన మహిళలు వీరు చెప్పిన కొన్ని పథకాలకు సంబంధించి లబ్ధిదా రులకు సహాయం అందించలేదుఅని , కేంద్ర ప్రభుత్వ పథకాలు మాకు సరిగా చేరడం లేదని మం డల నోడల్ అధికారిని ప్రశ్నిం చారు. ప్రశ్న కు నోడల్ అధికారిసమాధానాన్ని దాటవేశారు. ఇది సమయం కాదని తరువాత మీతో మాట్లాడతాను అని చెప్పారు. విబి యస్‌వైకు కన్వీనర్‌గా నేనునోడల్‌అధికారినిరిక్వెస్ట్‌చేయగా, నోడల్ అధికారిగానావిధులునిర్వహిస్తాం.నన్ను డిస్టబ్ చేయ వద్దనిచెప్పారు. ఈ కార్యక్రమంకు కోడూరు మండల బీజేపీ నేతలు అసెంబ్లీ కో గాదెల శ్రీను,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జే పి వర్మ , మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకచర్ల సుబ్బారావు , మండల కన్వీనర్‌జోగినేనిసుబ్బారావు,స్టేట్ అర్టికల్చర్ మాజీ కన్వీనర్‌తోటశ్రీనివాసులు,మాజీ మండల అధ్యక్షుడు మల్లికార్జున , గడికోట సాంబశివ, గౌరీ కుమార్, విబియస్‌వైజిల్లాకన్వీనర్ఆదినారాయణ పాల్గొన్నారు.

# వార్డు ఇంచార్జ్ గుర్రం ప్రకాష్ ఆధ్వర్యంలో ఏపీకి మళ్లీ జగన్ ప్రభుత్వం మళ్లీ రావాలి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని సజీవ నగర్ స్వరాజ్ నగర్ లో 7వ వార్డు 7వ సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. వార్డులోని ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందించిన పథకాల గురించి అవార్డుకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది క్లుప్తంగా వివరించి అక్కడే ఏర్పాటుచేసిన వైయస్ఆర్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవినాగరాజు, 7వార్డ్ కౌన్సిలర్ గుర్రం లావణ్య వార్డు ఇంచార్జ్ గుర్రం ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టిబాబుపట్టణఅధ్యక్షురాలుకోనేటి సునంద కౌన్సిలర్ లు కమల్ భాష సత్యం, కో ఆప్షన్ సభ్యుడు మల్లికార్జున యాదవ్, వార్డు వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలుకమ్మక్క, మహిళ నాయకు రాల్లు గజ్జలకళావతి,గుమ్మల్లపద్మ, వార్డు వైఎస్ ఆర్సిపి నాయకులుఓబన్న, రవికుమార్, వార్డు వాలంటీర్లు, గృహసారదులుసచివాలయకన్వీనర్లు పాల్గొన్నారు..



# పేదలకు మేలు చేసే ప్రభుత్వం

– భూమిలేని వారికి పట్టాలు అందజేయడమే జగనన్న లక్ష్యం



పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** భూమిలేని నిరుపేదలను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను గుర్తించి భూమి పట్టాలు అందజేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని కానగుడూరు రెవెన్యూ పొలంలో 14 మంది మంది లబ్ధిదారులకు 20 ఎకరాల 60 సెంట్లు భూమి పట్టాలను తహసిల్దార్ రమాకుమారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన సమయంలో చెప్పిన హామీలను 90% నెరవేర్చిన ఘనత జగన్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 84 జలకల బోర్లు మంజూరు అయ్యాయని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్‌రమాకుమారి,ఎంపీడీవోజగదీశ్వరరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పిటిసి సభ్యులు మెరువ కృష్ణయ్య యాదవ్, మండల సచివాలయ గృహ సారుదుల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మండలవైకాపా కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషా, రెవెన్యూ సిబ్బంది వైకాపా నాయకులు పాల్గొన్నారు

# నిరుద్యోగులకు వరంగా ఆప్కాస్ కార్పొరేషన్

– ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆప్కాస్ గ్రీవెన్స్ ఎల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ఆప్కాస్ కార్పొరేషన్ ను ప్రారంభించడం ఎంతో సంతోషకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు వారి ఖాతాలో నేరుగా పడకుండా ఏజెన్సీల ద్వారా వారికి జీతాలుఅంతేపరిస్థితి ఉండేది అన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిఅయ్యాకఔట్సోర్సింగ్‌ఉద్యోగులకు కార్పొరేషన్‌ద్వారా నేరుగా వారి ఖాతాలలో జీతాలు పొందేటట్లు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమకు వెల్ఫేర్ స్కీమ్,ఉద్యోగ భద్రత, మరియు జీతాలు పెంచాలని వినతిపత్రాన్నిఆప్కాస్‌డైరెక్టర్‌కు అందజేశారు. తమ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోరగా అందుకు స్పందించిన డైరెక్టర్ సానుకూ లంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, చిన్న రాజశేఖర్, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తరవి ప్రకాష్ రెడ్డి, డాక్టర్ నాగేంద్ర పాల్గొన్నారు.

# రేపు దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 13వ రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి – రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్

**కడప మేజర్ న్యూస్:** ప్రజల సౌకర్యార్థం గత 13 సంవత్సరాల నుండి డిసెంబర్ ఒకటోవ తారీఖున పాత కలెక్టర్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు,చిన్న పిల్లలు,వృద్దులు, మహిళలు సరైన పౌష్టిక ఆహారం లేక రక్తహీనతకు లోనవుతున్నారని అంతేకాకుండా ప్రమాదాల్లో సరైన సమయంలో రక్తం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికి రక్తం అందేవిదంగా తమ దూదేకుల హక్కుల పోరాట సమితి ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి ప్రజా సేవకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి ప్రజలకు అండగా నిలువాలని ఆయన కోరారు. రక్తదాన శిబిరాన్నీ జిల్లా ఎస్పీ సిద్దార్థ్‌కౌశల్‌చేతులమీదుగాప్రారంభిస్తారని తెలిపారు. అంతేకాకుండా కడప డిఎస్పీ షరీఫ్, పలువురు డాక్టర్స్,అధికారులు ఇతర ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఓబులేసు,గౌరవ సలహాదారులు బాబయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఎం.బాషా,రాష్ట్రఉపాధ్యక్షులుమల్లి,రాష్ట్ర ట్రెజరర్‌రూపనగుడిహుస్సేన్, రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి గగ్గుటూర్ నజీర్,జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, సుభాన్ బాషా,ఆటో నజీర్, పాల్గొన్నారు.

# మా ఊరి సినిమాకు ఎక్సెలెన్స్ అవార్డులు

పులివెందుల వాసులకు రుణపడి ఉంటా నేహా రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఫిల్మ్ నగర్ హైదరాబాద్ లో ఫుల్ 'జోష్' గా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొడ్యూసర్ కౌన్సిలర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత 9 సంవత్సరాల నుండి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రా ప్రభుత్వలు చెయ్యని ఈ అవార్డ్స్ ఫంక్షన్ ఎంతోమంది కళాకారులను ప్రోత్సాహిస్తూ సంజోష్ తగరం చేస్తున్నాందుకు గర్వించదగ్గ విషయం అని నిజంగా నా అభినందనలు అన్నారు. మరో అతితిగా విచ్చేసిన ప్రముఖ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ వైస్ ప్రెసిడెంట్ ముత్యాల రామదాసు మాట్లాడుతూ కింది స్థాయి కళారులను గుర్తించి వారికి ఒక గుర్తింపు ఇవ్వడం చాలా గొప్ప విషయంఅన్నారు. ఇంత గొప్పగా ఆలోచించిన సంజోష్ తగరం కి నా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయి అన్నారు. మా ఊరి సినిమా హీరోయిన్ నేహారెడ్డి మాట్లాడుతూ నాకు ఈ అవార్డు వచ్చినందుకుచాలాసంతోషంగా ఉంది ప్రతేక్య కృతజ్ఞతలు ' జోష్, అవార్డ్స్ అధినేత సంజోష్ తగరం, మా ఊరిసినిమాటీంఅందరికి అలాగే మా ఊరి సినిమా విలన్ సిద్దుకు అవార్డు రావడం సంతోషమన్నారు. మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డికి, హీరో మహేష్, మా ఊరి సినిమా డైరెక్టర్ శివరాం తేజ ఫ్యాన్స్ అందరికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. పులివెందుల ప్రజలకు రుణపడి ఉంటానని ఆమె అన్నారు. పులివెందులలో సినిమా తీసిన అన్ని రోజులు పులివెందుల వాసులు ఆప్యాయంగా పలకరిమించడమే కాకుండా ఎంతో అభిమానించే వారని వారి అభిమానాన్ని మరవలేనని ఆమె అన్నారు. ఇంకా ముందు ముందు మంచి సినిమాలు తీస్తానని ఆమె అన్నారు.

# రాజకీయ ఎదుగుదల కోసం చౌకబారు ప్రకటనలు చేయడం తగదు...

ఎంపీపీ శేఖర్ యాదవ్



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తో భరత్, రామ్మోహన్ రెడ్డి లకు ప్రాణహాని ఉందని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రవీణ్ రెడ్డి ఆరోపించడంలో ఎలాంటి వాస్తవం లేదని, కేవలం తన రాజకీయ ఎదుగుదలకు ఇలాంటి చౌకబారు ప్రకటనలు చేయడం తగదని ఎంపిపిశేఖర్‌యాదవ్‌తెలిపారు. బుధవారం ఎండిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసినమీడియాసమావేశంలోఆయనమాట్లాడుతూప్రజాసంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే రాచమల్లు అనుక్షణం కృషి చేస్తున్నారని రేపటి ఎన్నికలలో కూడా గెలుపొంది హ్యాట్రిక్ సాధించడం తథ్యమన్నారు. భరత్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి రౌడీ షీటరని వైసిపి కార్యకర్త బెనర్జీని అతిదారుణంగా సోషల్ మీడియాలో తిరుకుతున్న వీడియోలు ఉన్నా హత్యాయత్నానికిపాల్పడినవారికి న్యాయం చేయాలని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను తెలుసుకొని ఆరోపణలు చేయాలని ఆయన హితువు కోరారు. ఈ సమావేశంలో బెనర్జీ తల్లి బుజ్జమ్మ, జ్యోతి, కళావతి పాల్గొన్నారు.

# శ్రీ సద్గురు సాయినాథ మందిరం 24వ వార్షికోత్సవంలో పాల్గొన్న బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** బుధవారం నాడు రాజంపేట పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న "శ్రీ సద్గురు సాయినాథ మందిరం 24వ వార్షికోత్సవం" సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా స్వామి వారి దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బత్యాల ని స్వామివారి దుశ్యాలువాతో ఘనంగాసత్కరించిస్వామివారిచిత్రపటాన్ని తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ డా వరప్రసాద్ లు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా భవనంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో జరగబోయే అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకోవాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. కౌన్సిలర్లు వార్డుల్లో ఉన్న క్రీడాకారులను గుర్తించి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో రిజిస్టర్ చేయించాలని వారు సూచించారుడిసెంబర్15 నుంచి క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని వారికి సూచించారుఅలాగే కౌన్సిలర్లు నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించాలన్నారు కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ హాఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్‌లు

## ఏపిజీబి అందించే మెరుగైన సేవలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి




**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఏపిజీబి అందించే మెరుగైనసేవలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ జనరల్ మేనేజర్ పడిగేట్ వార్ తెలిపారు. బుధవారం స్థానిక జార్జి క్లబ్ నందు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు రుణ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా బ్యాంక్ రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ 1977 ఆగష్టు 6 న రాయలసీమ గ్రామీణ బ్యాంక్ ఏర్పాటైందని, ఆ తర్వాత ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ గా రూపాంతరం చెంది నాటి నుండి నేటివరకు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందని వివరించారు. ఇతర బ్యాంకులలో మేనేజర్లను సామాన్య ఖాతాదారులు కలవడం కష్టమని, కానీ ఏపిజీబి లో అది చాలా సుళభమన్నారు. బ్యాంకర్లు అందరూ ఖాతాదారులతో స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తారని, సర్వీస్ ఓరియంటెడ్ అని తెలిపారు. డిపాజిట్లపై ఇతర బ్యాంక్ లతో పోలిస్తే తామేఅధిక వడ్డి అందిస్తున్నామన్నారు. ఇతర బ్యాంక్ లతో సమానంగా అన్ని రకాల రుణాలు, డిజిటల్ సేవలు అందించే సంస్థ అని వివరించారు. అనంతరం బ్యాంక్ జనరల్ మేనేజర్ పడిగేట్ వార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పూర్తిగా గవర్నమెంట్ ఆధీనంలో వుండే బ్యాంక్ అని, ఇక్కడ డిపాజిటర్ల సొమ్ము భద్రత అని అన్నారు. అన్ని రకాల రుణ సదుపాయాలు తాము అందిస్తున్నామన్నారు. తమ బ్యాంక్ రాష్ట్ర వ్యాప్తంగా 16 సరళ రుణ కేంద్రాలు ప్రారంభించనుండగా కడప, ప్రొద్దుటూరు లలో కూడా ఆ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని వివరించారు. అనంతరం ఆ బ్యాంక్ ద్వారా 34 మంది ఖాతాదారులకు మంజూరైన 8 కోట్ల రుణాలు ఖాతాదారులకు అందజేశారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజనల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ : 80740 10854
98854 04140
76720 42522


## గాంధీజీ కలలుగన్న స్వరాజ్యమే లక్ష్యంగా పాలన

– ముతుకూరులో గ్రామ సచివాలయం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు ప్రారంభించిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ముతుకూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు పాడ ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత టిడిపి హయాంలో జన్మభూమి కమిటీలతో పాలనను భ్రష్టు పట్టించారని.. ప్రస్తుతం టిడిపి నేతలు వాలంటీర్ వ్యవస్థ పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలాన్ని అర్హులైన పేదలకు అందరికీ అందాలనే సదాశయంతో సీఎం జగనన్న వాళ్లే వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వాలంటీర్లు నిబద్ధతతో పనిచేస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకపోతున్నారని టిడిపి నేతలు తమ ఉనికిని చాటుకునేందుకు నీచ రాజకీ యాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శిం చారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అంతేకా కుండా గ్రామాల్లోని ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందాలనే లక్ష్యంతో వైయస్సార్ హెల్త్ క్లినిక్ ను ఏర్పాటు చేశారన్నారు ఈ కార్యక్రమంలో వేంపల్లి జడ్పిటిసి ఎం రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీ గాయత్రి, సర్పంచ్ లు ఆర్ శ్రీనివాసులు,గంగ దేవి, ఎంపీటీసీ చంద్ర ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మన్నేష్, వైఎస్ఆర్సిపి నాయకులు రుద్ర భాస్కర్ రెడ్డి, చంద్ర గోపాల్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, పెద్ద రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి మాజీ సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అభయస్తం....

– మాటతప్పని రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న

– చిన్న శెట్టి పల్లెలో పార్టీ జెండా ఆవిష్కరణ




**రాజుపాళెం మేజర్ న్యూస్ :** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను జగనన్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మాట తప్పకుండా నెరవేర్చారని ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి మండల వైసీపీ అధ్యక్షులు గుద్దేటి రాజారాంరెడ్డి అన్నారు. బుధవారం రాజుపాళెం మండలం చిన్నశెట్టిపల్లె గ్రామంలో మండల వైసీపీ నాయకుడు మెట్టుపల్లి బాలమ్మ గారి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఎంతో ఘనంగా వైసిపి పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఆ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నారాయణరెడ్డి, రాజారాంరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ఆర్థికంగా నిలదొక్కు నేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఎనలేని సహాయం అందించారు అన్నారు ఇలాంటి ప్రయోజనాన్ని ప్రజలు మరవకుండా మరోసారి జగనన్నను సీఎంగా ఆంధ్రప్రదేశ్ కు అందించాలన్నారు అందుకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనఅందరిపైఉందన్నారురాబోయే రోజుల్లో ఇంకా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయి అన్నారు చిన్నశెట్టిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో రూ11,01,74,685కోట్లరూపాయలుజగనన్న ప్రభుత్వం ద్వారా ప్రయోజనం జరిగిందన్నారు ఈఓపిఆర్‌డిషాకిర్ అలీ ఖాన్ ఎంపిటిసి సభ్యులు శివనాగిరెడ్డి, సచివాలయం కన్వీనర్ వె లవలి శేఖర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు వెంకటరెడ్డిగోవర్ధన్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, వెంకటరామిరెడ్డి తోపాటు పెద్ద ఎత్తున వైసిపి గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




సూర్య

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం

– కళాశాల ప్రిన్సిపల్ అంజలిదేవి

**కలికిరి మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలుపుదామని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అంజలి దేవి విద్యార్థినులకు సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్ ఆర్ ఎస్ సంస్థ వారి అధ్వర్యంలో, ఏపీ ఎస్ ఎ సి ఎస్ మరియు డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ నియంత్రణ వారి సహకారం తో హెచ్ ఐ వి /ఎయిడ్స్ మరియు టీబీ వ్యాధుల గురించి కలికిరి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అందులో భాగంగా హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో మన యొక్క సహకారం, అలాగే మన బాధ్యత గురించి ఆమె వివరించడం జరిగింది. అలాగే హెచ్ఐవి బారిన పడిన వాళ్లకు సంస్థ హైరిస్క్ బిహేవియర్ వున్న వాళ్లకు అందిస్తున్న సేవల గురించి వివరించడం జరిగింది, అలాగే ప్రతి ఒక్కరూ హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలి అని, తద్వారా దాని స్థితి తెలుసుకోవాలని, ఇపుడు మందులు అందుబాటులో ఉన్నాయి అని అలాగే క్యాన్సర్ స్క్రీనింగ్ పైన , వ్యక్తిగత పర్శిశుభ్రత, సోషియల్ మీడియాల ప్రభావం గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా కళాశాల విద్యార్థుల కు వ్యాసరచన పోటీలు నిర్వహించడం, వారికి బహుమతులు అందచేయడం మరియు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఆర్ ఆర్ ఎస్ సంస్థ సిబ్బంది, ఎం ఈ ఈ పల్లవి, ఏఎన్ఎం శ్వేత, గిరిజ, వెంకటేశ్వరి, వైష్ణవి ఆంజనేయులు పాల్గొనడం జరిగింది.




ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్, ఆర్ఆర్ఎస్ సిబ్బంది

# స్వామిచెరువు మునగడ ప్రాంతాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలి



– సిపిఐ,జై భీమ్ భారత్ పార్టీ నాయకులు మురళి,కోన భాస్కర్ డిమాండ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మండలంలోని బసిని కొండ పంచాయతీ,బైపాస్ రోడ్డు పక్కన 453 సర్వే నెంబరులో 56 సెంట్లు చెరువు మునగడ స్థలాన్ని కొంతమంది భూకబ్జాదారులు చదును చేస్తున్నారని స్థానిక తహసీల్దార్,ఆర్డిఓ స్పందించి ఈ భూమిని కాపాడాలని,భూకబ్జాదారులపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ,జై భీమ్ భారత్ పార్టీ నాయకులు మురళి,కోన భాస్కర్ డిమాండ్ చేశారు.ఈ సంద ర్భంగా బుధవారం వారు మాట్లా డుతూ బైపాస్ రోడ్డు పక్కన 453 సర్వే నెంబర్లో చెరువు మున గడ ప్రాంతం,వంక పోరంబోకును కొంత మంది భూకబ్జాదారులు రాజకీయ నాయకుల అండను చూసుకొని చెరువు మునగడ ప్రాంతాన్ని చదును చేస్తున్నారని ఆరోపించారు. ఆప్రాంతంలో వ్యవసాయ రైతులు చదును చేస్తున్న వారిని ఎవరు మీరు ఎందుకు చదును చేస్తు న్నారని,ఈ భూమి మీకు ఏమి సంబంధమని,ఇది చెరువు మునగడ ప్రాంతమని చదును చేయడానికి వీల్లేదని ప్రశ్నిస్తే, వారు రైతులపై తిరగబ డడం,మావెనుక పెద్దపెద్ద వాళ్ళు ఉన్నారని రేపు వాళ్ళు వస్తారని,వాళ్ళే మీకు సమాధానం చెబుతారని,బెదిరింపులకు గురిచేస్తు న్నారని స్థానిక రైతులు చెబుతున్నారన్నారు.కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జా గురవుతున్నాయని,కబ్జాదారులురాజకీయ అండదం డలతోభూఖబ్జాలు యదేచ్చగా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనాతహసీల్దార్,ఆర్డిఓస్పందించి స్వామి చెరు వు మునగడ ప్రాంతం కబ్జాకు పాల్పడిన భూకబ్జాదా రులపైనచట్టపరమైనచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు సూరి,దేవ,రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా బర్రెలక్క అలియాస్ శిరీషకు మద్దతు తెలిపిన మాల మహానాడు నాయకులు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** బ్యారెలక్క ను మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు తీట్ల చిట్టిబాబు ఆధ్వర్యంలో కలసి బలపరచి అనేకమంది భారత దేశంలో యువత రావాలని బర్రె లక్కను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. రాజ్యాంగ రూపకర్త బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్టుగా ఎప్పుడైతే బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వతంత్రంగా జీవించే రోజులు రావాలిబానిసత్వం పోవాలంటే కోలాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న బర్రెలక్క అలియాస్ శిరీష ఎమ్మెల్యేగా గెలిపిస్తే బిఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా మనం జీవించే రోజులు వస్తున్నాయని మైదుకూరు నియో జకవర్గ మాల మహానాడు వ్యవస్థాపకుడు మాలల సమస్యలతరపున నిలబడేగర్జించేసింహం తిట్ల చిట్టిబాబు బర్రెలక్కబహి రంగ సభలో ఈ విష యాన్ని తెలియపరచారు.మాల మహానాడు సీనియర్ నాయ కుడు ఐత బాబు , పసలసుధాకర్, భూమిరెడ్డి చిన్న, మాధవయ్య ఇందులో పాల్గొని కొన్నివిషయాల్లో బర్రెలక్క కు మైదుకూరు మాల మహానాడు నాయ కులు పుష్పగుచ్ఛమిచ్చి నాకు సన్మానం చేయడం జరిగింది.



# శ్రీకృష్ణ ఆలయాన్ని సందర్శించిన శ్రీశ్రీశ్రీ విద్యా నృసింహ భారతీ మహాస్వామి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం,ఆనపగుట్ట,గోవర్ధనగిరి పై వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ ఆలయాన్ని శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శృంగేరి విరూపాక్ష పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యా నృసింహ భారతీ మహాస్వామి బుధవారం సందర్శించారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాలోనే అతిపెద్ద శ్రీకృష్ణ ఆలయంగా గోవర్ధనగిరి



ఆలయాన్ని నిర్మించి,అభివృద్ధి పరిచిన విషయాలను నిర్వహించే కార్యక్రమాలను స్వామివారికి ఆలయ కమిటీ సభ్యులు వివరించారు.అనంతరం శ్రీశ్రీశ్రీ విద్యా నృసింహ భారతీ మహాస్వామి మాట్లాడుతూ ఆలయం ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో, అత్యద్భుతంగా నిర్మించారని కితాబు నిచ్చారు. హిందూ సంస్కృతి, సాంప్రదా యాలకు ఆలయాలు నిదర్శనాలన్నారు.హిందూ దేవాల యాలు,వాటి భూములను పరిరక్షించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి చేపట్టవలసిన కార్యక్రమాలపై కమిటీ సభ్యులకు సలహాలు, సూచనలు అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# భక్తులు కోరిన కోర్కెలు తీర్చే పరిశుద్ద.పేతురు,పరిశుద్ధ.పౌలు పురాతన దేవాలయం



**కలసపాడు మేజర్ న్యూస్:** కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం లోని కలసపాడు మండల కేంద్రం నడిబొడ్డున 136 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయబడిన దైవ దర్శన పుణ్యక్షేత్రంగా వెలసిన పరి శుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు) సిఎస్ఐ దేవాల యం.మనస్సు ను హత్తుకొని ప్రశాంతమైన వాతా వరణం, ప్రక్కన ప్రవహించే ఎగువ సగిలేరునది. నూతనంగా నిర్మించిన తెలుగుగంగ కాలువ' అక్విడేట్'సందర్శకులను యిట్టే ఆకట్టుకొనే పురాతన ఇటుక కట్టడం ఈ ఆలయం యొక్క ప్రత్యేకత.ప్రతి మానవుడు దేవుణ్ణి భక్తి భావాలతో ఆరాధించే ఈ స్థలాన్నే లిదేవాలయంలిఅంటారు. ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతానికి తలమాణికమని పేరుగాంచిన ఈ దేవాలయంలో ప్రతి సంవత్సరము డిసెంబర్ నెల 2, 3తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరునాళ్ళు జరుగుతుంది. ఈ ప్రతిష్ట పండుగకు భక్తులు, గురువులు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ విశిష్ట ఆలయంలో జరుగుతున్న దైవప్రార్థనలు, దైవవర్తమానం లను అందించేందుకు,ఆంధ్రప్రదేశ్, లోని నంద్యాల డయాసిస్ బిషప్ కమిషరీ రైట్ రె వరెండ్ డాక్టర్ పి ఐజాక్ వరప్రసాద్ బిషప్ ఆశీస్సులతో ఈ ఏడాది 136 వ వార్షకోత్సవము ప్రతిస్టాత్మకంగా నిర్వహి ంచడం కోసం, దేవాలయం పాస్టరేట్ కమిటీ,సంఘ పెద్దలు,కన్వీనర్లు,ఆర్థర్ ఇన్ మన్ యూత్ ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో గత నెలరోజులగా చర్చి ప్రాంగణం నందు అన్ని ఏర్పాట్లను చేపట్టడం చూ పరులకు ఆకర్షనీయంగా ఆహ్లాదకరంగా ఉండటం విశేషం. కలసపాడు టౌన్ లో విరాజిల్లు తున్న ఈ విశిష్టాలయం అన్ని వర్గాల వారికీ ఆత్మీయ సంతృప్తి ని అనుగ్రహించాలని, భక్తులకు మోక్ష సంప్రాప్తిని కలిగించాలని, రాబోయే కాలంలో ఎందరికో మరేందరికో సత్యమార్గాన్ని చూపించే స్వర్ణాలయం గా, పేరు పొందాలని యేసు క్రీస్తు దీవెనలు కీర్తి ప్రతిష్టలు మారేంతగానో దశ దిశలా వ్యాపించాలి. పవిత్రపుణ్యక్షేత్రం గా వెలస ల్లాలని దేవుని పరిశుద్ధ నామములో మిమ్ములను ప్రేమ పూర్వకంగా ఆహ్వానిస్తుంది. ఈ దేవాలయం. సందర్శకులకు గమనిక: బస్సు సౌకర్యం: కడప నుండి 99 కిలోమీటర్లు పోరుమామిళ్ల నుండి గిద్దలూరు, మైదుకూరు నుండి గిద్దలూరు, బద్వేలు నుండి గిద్దలూరు. గిద్దలూరు నుండి పోరుమామిళ్ల వైపు వెళ్లే బస్సులను ఎక్కితే కలసపాడు కు చేరుకో వచ్చు. రైలు మార్గం: గుంటూరు నుండి గిద్దలూరు స్టేషన్ లో దిగి పోరుమామిళ్ల వైపు వెళ్ళు వాహన



ములలో కలసపాడు కు చేరుకోగలరు. ప్రతి ఒక్కరిని ప్రేమతో ఆహ్వానిస్తున్నా ము.అందరూ పాల్గొని దైవకృపలోఆత్మీయమేలులు పొందాలని కోరుకుం టూ ప్రేమతో ఆహ్వానిస్తున్నామని చర్చి పాస్టర్ రెవ పిఏవరప్రసాద్‌రావు, రేవ.సంజయ్ మధు,రేవా. గాబ్రియేల్ మరియు కమిటీ సభ్యులు తెలిపారు.






# ఇంటి గోడను ఢీకొన్న ట్రాక్టర్...

- మట్టి పెల్లలు మీద పడి మహిళ దుర్మరణం..
- పాలెంకొండలో అలుముకున్న విషాదం...



ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మీ దేవమ్మ

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** ట్రాక్టర్ అదుపు తప్పి గోడను ఢీకొనడంతో మట్టి పెల్లలు విరిగి మహిళ మీద పడ్డాయి. దీంతో తీవ్రంగా గాయపడిన మహిళ మృత్యువాత పడింది. మదనపల్లి మండలంలో బుధవారం వెలుగు చూసిన ఘటనపై తాలూక పోలీసుల కథనం.. మదనపల్లె మండలం, కొత్తవారిపల్లె పంచాయతీ, పాలెంకొండకు చెందిన లక్ష్మీదేవమ్మ (72) ఇంటి గోడ కింద పడుకొని ఉండగా ఓ ట్రాక్టర్ గోడను ఢీకొంది. దీంతో గోడ కూలడంతో మట్టి పెళ్ళలు లక్షీదేవమ్మ మీద పడి తీవ్రంగా గాయపడింది. గమనించిన కుటుంబీకులు వెంటనే ఆమెను స్థానిక జిల్లా ఆసుపత్రికితరలించగాఆస్పత్రిఅత్యవసరవిభాగండాక్టర్లువైద్యం అందిం చేలోపేమృతిచెందింది.లక్ష్మీదేవమ్మమృతితోపాలెం కొండలు విషాదఛాయలు అలుముకున్నాయి. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కరువు భత్య వ్యత్యాసం సమంజసం కాదు

– రాష్ట్ర సహకార సంఘ ఉద్యోగుల నేత పప్పు హరినాధ రెడ్డి



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘాలలోపనిచేసే ఉద్యోగులత్రైమాసికకరువు భత్యం 49.25 శాతం తగ్గిస్తూ చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ముఖ్య కార్య నిర్వహణాధి కారి ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేయటం సమం జసం కాదని రాష్ట్ర సహకార సంఘ ఉద్యోగుల నేత పప్పు హరినాధ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ రాష్ట్రంలో గల సహకార సంఘ ఉద్యోగులకు వేతన స్కేలు సవరణ 2014, 2019 సంవత్సరాలలో జరగవలసి ఉండగా అది జరగకపోగా 2024 నాటికి మూడో పేరివిజన్ వస్తుందన్నారు.ఇంతవరకు మధ్యంతర భృతి అమలుపరచక పోగా,ఈ మధ్యలో రెండుసార్లు పే రివిజన్ కాబడిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల వారి కరువు భత్యం మాకు అమలు చేయడం అన్యాయమన్నారు.జీవో 36 ప్రకారం ది.2016 సంవ త్సరంఏప్రిల్1 నాటికి మానిటరింగ్ బెనిఫిట్స్,కరువుభత్య వ్యత్యాసం వేతన స్కేలు సవరణ,2019 తదుపరి ఉద్యోగుల పర్మినెంట్,పదవీ విరమణ 62 సంవత్సరాలు పెంపుదల వంటి సమస్యలు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉండగా ఈ ఉత్తర్వులు శోచనీయమన్నారు.ఈ ఉత్తర్వులను వెనక్కు తీసుకొనని యెడల ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.

# బోరు సెట్ కిట్లను లబ్ధి దారులకు అందజేసిన ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బుధవారం ఎంపీడీవో కార్యాల యంలో వైయస్సార్ జలకల ద్వారా లబ్ది పొందిన వారికి బోరు సెట్ కిట్లను లబ్దిదారులైన, ఉప్పరపల్లి కి చెందిన పోలి దామోదర్ రెడ్డి, కొండూరుకు చెందిన సానిబోయిన సురేంద్ర,ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లెకి చెందిన పాణ్యం దేవి లకు శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు అంద చేసారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మఓబులవారిపల్లిమండలకన్వీనర్‌సాయికిషోర్‌రెడ్డి, అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ మహేష్, మారె సుకుమార్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం



**కడప సిటీ మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితులలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షులు బండి జకరయ్య తెలిపారు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు చారిత్రాత్మక అవసరమని చెప్పారు. తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అన్నారు. ఎన్ని అవరోధాలు ఏర్ప డిన ప్రజల మనోభావాలకు అనుగుణంగా సోని యాగాంధీ కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లుతుందని తెలిసినా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. మతోన్మాద ఎంఐఎం, బిజెపిలతో బి ఆర్ఎస్ పార్టీ అధికారం కైవసం చేసుకోవడానికి చూస్తూ ఉంది. మతోన్మాద శక్తులు ఏకమైనా కానీ వారి పప్పులు ఉడకకుండా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించాల్సిన అవసరం ఉంది దళిత బడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.ఐటి రంగంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన నూతన శాస్త్ర సాంకేతిక తను ప్రవేశ పెట్టడం వలన హైదరా బాదులో ఐటిరంగం అభివృద్ధి చెందింది .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను బయ టపెట్టి అందుకు కారకులైన వారిని శిక్షిస్తుంది. కార్మిక కర్షకుల జీవన విధానం మెరుగు పరచడంతో పాటు విద్యార్థి యువజనుల ఉపాధి మెరుగు పరుస్తుందని తెలిపారు .మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ సత్తార్ పెంచల్ రెడ్డి పాల్గొన్నారు.

# వెల్లాల దేవస్థానానికి రూ5,44,800 లక్షలు ఆదాయం



**రాజుపాళెం మేజర్‌న్యూస్:** ప్రసిద్ధిగాంచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి దేవస్థానం ఆవరణంలోని సంజీవరాయ స్వామి ధ్యాన మందిరంలో బుధవారం భక్తులు సమర్పించిన వస్తువులు కొబ్బరి చిప్పల ప్రోగు టెంకాయ అంగడికి నిర్వహణకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో భక్తులు అందించిన పులగం బియ్యం, టెంకాయల అంగడి నిర్వహణకు దేవస్థానానికి రూ5,44,800 లక్షల ఆదాయం లభించింది ఈ వేలం పాటదేవాదాయ శాఖ తనిఖీ అధికారి నరసింహ సింగ్ ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.వి నరసయ్య ఆధ్వర్యంలో జరిగింది కొబ్బరి చిప్పల ప్రోగు స్వామి అమ్మవారికి అందజేసిన పంచలు, చీరలకు సరైన ధర రాకపోవడంతో ఈ వేలం పాటను వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకుడు కానాల బలరామిరెడ్డి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ వేలంపాట దారులు పాల్గొన్నారు

# సింగరాయపల్లెలో మహిళ మృతి నివాళులర్పించిన టిడిపి ఇన్చార్జి బొజ్జ రోషన్న

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని సింగరాయపల్లె గ్రామ దళితవాడలో తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త దుగ్గిపోగు మరియమ్మ గుండెపోటుతోబుధవారం వారి స్వగృహంలో మరణించినది ఈమె మరణ వార్త తెలుసుకున్న బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొజ్జ రోషన్న ఆమె కుటుంబాన్ని కి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేయడమైనది ఈ కుటుంబాన్ని పరామర్శించిన రోశన్న తెలుగుదేశం పార్టీఈ కుటుంబాన్ని ఆదుకుంటుందని ఆయన తెలియజేశాడు మండల టిడిపి అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ,బారెడ్డి నారాయణరెడ్డి ,పట్టాభి రెడ్డి రవి, సుధాకర్, మండల టిడిపి నాయకులు బాధిత కుటుంబాన్ని సందర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .



# షోకాజ్ ల పేరిట ఉపాధ్యాయులను వేధించుట ఆపండి

– ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**ప్రొద్దుటూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** చిన్నా చితకా విషయాలను కారణంగా చూపుతూ ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇస్తూ వేధించడం ఆపాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ విద్యావ్యవస్థను అభివృద్ధి చేయడం మరచిపోయి ఉపాధ్యాయులను వేధించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు .తనిఖీల పేరిట ఉపాధ్యాయులను నిత్యం భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని మానసికంగా వేధిస్తున్నారని చెప్పారు. విద్యార్థులు వర్క్ బుక్కులు దిద్దలేదని, యూనిఫాం వేసుకురా లేదని ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం, తాఖీదులు ఇవ్వడం దారుణమన్నారు. వారిచే బోధనేతర పనులు చేయించుకుంటూ దానికి ప్రతిఫలంగా సస్పెండులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధ్యా యులేమీ యంత్రాలు కారని, వారు కూడా మానవమాత్రులే అన్న సంగతి మరచి వారిపై కర్కశంగా ప్రవర్తించడం మానుకోవాలన్నారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేసి విద్యా లక్ష్యాలు సాధించేలా ఆయన దృష్టి పెడితే మంచిదని సూచించారు.